

# సెక్స్ కంట్రోల్

శ్రీ గుడిపాటి వెంకటచలం, బెజవాడ

మృగాన్ని పోశక దాన్ని "జూ" లో బంధించారు. స్త్రీమృగం సంపర్కం లేదు. ఎనేళ్లు బంధనంలో వున్నా, అందువల్ల ఆత్మాభివృద్ధి కలుగుతుందా? అతీతమైన బాధ కలుగుతోందనీ, అది జాడ్యంగా మారవొచ్చనీ, ఆ మృగాన్ని చూసి ఆనందించే ప్రజాసామాన్యాలేదు. అయితే మనుష్యుడికి యింద్రియాల్ని నిగ్రహించే శక్తిగల బుద్ధి వుంది. ఇచ్ఛా పూర్వకమైన నిగ్రహంవల్ల ఆత్మాభివృద్ధి కలుగుతుంది అంటారు. కాని ఆ నిగ్రహానికి అవసరమూ వుద్దేశ్యమూ వుండాలి-ఆ వుద్దేశ్యాలు ఆత్మాభివృద్ధికరమైనవి కావాలి. ౧.౮×. దరూ లడ్లు తినడంలేదు. అభివృద్ధి చెందుతున్నారా?

ఏదో ఆధ్యాత్మిక ప్రయత్నం పెట్టుకుని దానికి ఆటంకమైనప్పుడే యీ యింద్రియ నిగ్రహంచేస్తే వుపయోగంగాని, వూరికే ప్రతి సుఖమూ వొదులుకోవడంవల్ల ప్రత్యేకం ఘనత యేమీలేదు.—

అర్థంవుందిగాని, కానప్పుడు అర్థ విహీనమూ, వినాశహేతువూ అవుతూవుంది. ఏమంటారంటే, వీర్యము రక్తంలోనే నిలిచిపోవడంవల్ల అది అనేక అంతశ్శక్తులకి వినియోగపడుతుందని, physiological explanation కూడా యిస్తారు. మృగాలలో అట్లా వినియోగపడ్డట్టు కనిపించదు.

మనుష్యులకికూడా నిగ్రహం యివ్వనంలో ఏమీ వుపయోగపడదు. తమాషా కలలు కలిగించడానికీ, restless గా చెయ్యడానికీ వుపయోగపడుతోంది-ఇంకా యెక్కువ దుర్గుణాలకి కారణం కాకపోతేచాలు! ఇంతకీ సంసారులకి భార్యల్ని ఏడిపించడానికి వుపయోగపడుతుంది. శరీరంలో అధికంగా నిలవవున్న మూత్రమే మవుతుంది, బిగబట్టితే! కొంత మళ్ళీ నెత్తురులో కలిసి జాడ్యం కలిగిస్తుంది. తక్కింది యెట్లాగో ఓ లాగు బైటపడుతుంది. ఈ వీర్యమూ అంతే. ఐతే, ఎవరైతే తమ will-power వల్లగాని గొప్ప emotion వల్లగాని, ideal వల్లగాని ఆవేశింపబడి సాధనచేస్తూవుంటారో, వారిలో యీ నిగ్రహశక్తి, రక్తంలో కలిసి

వారిలో యీ వీర్యంకూడా ఆ జ్యోతిలో భస్మమై, మహాశక్తుల్ని వుద్భవింప చెయ్యవొచ్చు. స్త్రీ దొరక్క బాధపడేవాడికికూడా, యీవీర్య నిర్బంధంవల్ల అద్భుత మహిమలు పుట్టుకొస్తాయా? లోకంలో ఏపదిమందికో సాధ్యమయ్యే యీ సాధనని, మనదేశంలో ప్రతి మూర్ఖుడికీ సాధ్యం కావాలని బోధిస్తున్నారు యిప్పుడు.

నవనాగరికం పొందుతున్న గృహాల్లో స్త్రీలు రెండురకాలు. ఇష్టంలేనిదీ, అమితమైనదీ ఐన సంసార సుఖాన్ని భర్తల దగ్గిర్నించి పొందేవారు. దీంట్లో వేశ్యలుకూడు చేరతారు. ఆ బలవంతంవల్ల, నరాలు చెదిరి, పీనుగులై మూలుగుతున్నారు. కాని పురుషుణ్ణి నిరాకరించడానికి స్వేచ్ఛవున్నవారు గనక వేశ్యలు సంసారులకంటే ఆరోగ్యంగా వుంటారు. ఈ విషయంలో రెండోరకం వారు, అసలు సంసారసుఖం చాలక (భర్త వుపేక్షవల్ల నైతేనేం అశక్తతవల్లనైతేనేం) నరాలు యెండి. అర్థం కాని బాధ బయలుదేరి, tenper కొడ్తె, చుట్టూవున్నవారిని హింస

త్రలూ లేకపోవడంవల్ల స్వేచ్ఛ తక్కువ పుణ్యస్త్రీలకి. పల్లెటూరి ఆడవాళ్ళకీ, కూలి జనానికీవున్న శాంతిమూ, ఆరోగ్యమూ, వీళ్ళకి లేవు. ముఖ్యంగా యిప్పుడు స్కూళ్ళల్లో చదువుకునే ఆడవాళ్ళు మరీ అన్యాయం. నేర్చుకునే చదువు కొత్తది; మొగాళ్ళతో కలుస్తారు; కాని నేర్చుకున్న నీతులు పాతవి; ఆ మొగాళ్లని తాకనియ్యరు. (రహస్యంగా కొందరు వొప్పుకుంటారు. కాని ఆ దొంగతనం, ఆ భయం ఆరోగ్యాన్ని తినేస్తాయి). సహజ వాంఛతో నిండిన మనసు, ఆ కామాన్ని దగ్గిరవున్న మొగవాళ్ళకి ఆరోపిస్తుంది, ప్రతివారిమీదా అనుమానం, పెళ్ళికి భర్తదొరకడు, దొరికితే ఆ భర్తకి లోబడరు. కలహాలు. తమ తాహితను, విద్యను మరిచి, సామాన్య స్త్రీలవలె భర్త హస్తాల్లో సహితం శాంతిని పొందలేరు. అసంతుష్టి. చాలామందికి ఇది వరకు స్త్రీ పురుషుడికి sexual slave అయిందని, తాము పురుషుడు లేకుండా, లోబడకుండా బతుకుదామనీ, ప్రయత్నించి, యేనాడో ఇంద్రియాలు తరంగబడగా, యే [illegible]

కలిసి తిరగడానికి వీలువుంది, scandal లేకండా. ఇది యిప్పుడు బైలుదేరుతున్న కొత్త తరగతి స్త్రీలు.

అట్లా స్త్రీ జనం ఏదో వొక కారణంతో అవసరమైన శరీర సంబంధంలేక మరణవేదనలు పడుతో, ఆత్మహత్యలు చేసుకుంటో అన్యాయమైన దురవస్థలు పడుతో వుంటే, పైపెచ్చు, ఒక్కపిల్ల పుట్టిం తరవాత యిక భార్యాభర్తలకి కూడా దేహసంబంధం వుండకూడదని నూతనశాసనం అమలులోకి వొస్తోంది. చాలా శ్రేష్ఠమైన సూత్రమని ఆమోదించే నీతివేత్తల్ని చూస్తున్నాను.

మా స్నేహితుడు, వొంటరిగా ఒక భాగంలో అద్దెకి వున్నాడు. రెండో భాగంలో యింకొకరు కాపరం వున్నారు. భర్త గొప్ప వుద్యోగస్తుడు. చాలా నెలలనుంచి జబ్బుగావున్నాడు. ఆయన భార్య పక్కన పెద్ద 'న్యూసెన్సు'. మేలుకునివున్న పద్దెనిమిది గంటలూ ఎవరో వొకర్ని, రోగినీ, నౌకర్లనీ, అమ్మడానికివొచ్చిన మనుషుల్నీ, పూర్వీకుల్నీ, అందర్నీ తిట్టడం-మీదా నోరెత్తేవారు కారు. కాని అయ్యగారికి జబ్బుచేసిన దగ్గర్నించి ఆమెకి మతిచలనం కలిగినట్టుంది. "ఆమె తరహాయే మారిపోయింది" అన్నాడు.

రోజులు గడిచాయి. ఆ భర్తకి జబ్బు యెక్కువై నాస్నేహితుడు కూడా వెళ్లి సహాయపడవలిసి వొచ్చింది ఒకరాత్రి. విచిత్రమైన ఆకస్మికమైన పరిస్థితుల్లో, ఆమెకీ నా మిత్రుడికీ, పరిచయంకావడం తటస్థించింది. ఆనాటినించి ప్రతి రాత్రీ ఆమె, చిన్నడాబా గోడదాటి అతని దగ్గిరికివొచ్చి సుఖించివెళ్లేది. భర్త జబ్బు అట్లానేవుంది. ఆమె చేసే గోలసంగతి ఇతను ఎత్తనే లేదు ఆమెతో. కాని తిట్లూ, చిరాకు, కేకలూ, అన్నీ వారం రోజుల్లో మాయమైనాయి. ఒక రోజు ఆ నౌకరే నామిత్రుడితో-- "చూశారా అండి అమ్మగారు ఎంత దయగలవారో! ఎంత శాంతం! మా అందరికీ తల్లి అవతరించింది. అయ్యగారికి నయంకావడం ప్రారంభమయిందో, లేదో, ఆమె పూర్వంవున్నట్టే వున్నారు." నిజమే, ఆమె అరుపులు తగ్గడంతోనే, ఆయన

పూర్వకాలంనించి, ప్రతి దేశంలో, ప్రతి మతంలోనూ కూడా, యీ స్త్రీపురుష సంబంధాన్ని, అసహ్యమూ, పాపమూ, నీచమూనని ఖండించారు. సర్వ సాధారణమూ, లోకానికి ముఖ్యావసరమూ, అతి ఆనందదాయకమూ ఐన యీ కార్యంమీద శాస్త్రవేత్తలు యెందుకిట్లా కత్తికట్టారో? ముఖ్యంగా medievial christianityలో మరీ భయంకరంగా ఖండించారు యీ వాంఛని. ఆ ఘాటునించి, మూఢత్వం నించి యిప్పుడే మేలుకుంటున్నారు ఆ దేశస్థులు. మన దేశంలో పురాతన హిందూమతంలో స్త్రీనీ, స్త్రీవాంఛని యేమాత్రమూ నీచంగా చూడలేదు. ఈ అద్వైతమతమూ, వాంఛల్ని ఖండించుకోడమూ, గోచీలు బిగించి, బూడిదలు పూసుకోడమూ, వీటితో ప్రారంభించాయి యీ స్త్రీ వైరాగ్యబోధనలూ, యీ స్త్రీ దూషణలూనూ.

పైపెచ్చు యీ క్రిస్టియానిటీతో, మిషనరీలతో, టాల్‌స్టాయి ద్వారా, బ్రహ్మసమాజంద్వారాకొత్త క్రోధాలూ ఖండనాలూ బెలుదేరాయి. పురాతన

సర్వ సాధారణము, లోక కల్యాణానికి, స్థితికీ ముఖ్యావసరమూ, అతి ఆనందాయకమూ ఐన యీ కార్యంమీద నీతిశాస్త్ర వేత్తలు యెందుకిట్లా కత్తి కట్టారా అని యోచిస్తే-

యీ రసికులంత సంఘదౌర్జన్య కారకులు ఎవరూ కాకపోవడం వల్లనేమో! సంఘ క్షేమం కోసం యీ instinct ని అది కట్టవలిసి వొచ్చింది. అది చాలా కష్టంగా కనపడ్డది. అందువల్ల చాలా కఠినంగా నిందించారు ఆ కార్యాన్ని- అని తోస్తుంది. యుగాల్నించి రక్తంలో కలిసి పెరిగిన ఆ దోషమనే అభిప్రాయం వొదలదు. బుద్ధి rearonకి లొంగదు- ముఖ్యంగా నీతి పరులకి.

కాని నిష్పక్ష పాత బుద్ధితో, యీ సెక్సు అవసరం ఆలోచిస్తే- నీతి సూత్రాలని అవతల పెట్టి జీవితంలో యీ సెక్సుకి స్థానమేదా అని పరీక్షిస్తే-

1 సరే సృష్టి తన అవసరం కోసం వినియోగించుకుంటోంది యీ పనిని.

2 చాలా బలం గల కోర్కె- నిగ్రహంవల్ల ఎదో యిదివరకు యెరగని గొప్ప ఆనందం లభిస్తుంది అంటారే, అంతకన్న గొప్ప ఆనందాన్నిస్తుంది, సంయోగం. ఆ కార్యం వల్ల కలిగే ఆనందం, వివేకాన్నీ, సంస్కారాన్నీ evolutionన్ని పట్టి ఆధారపడి వుంటుంది. సాధారణ ప్రజలు మృగాలుపొందే సుఖాన్ని పొందరు. positive సుఖం కంటె, బాధని పోగొట్టు కోడమే ప్రధానమవుతుంది, సరే, యింక వివాహంలో యీ కార్యం వ్యభిచారం కింద మారింది. అదొక మామూలు- కాలకృత్యాలవలె. సుఖమూ లేదు, బాధా లేదు. కోరి ప్రయత్నించి, ప్రయాసపడి. త్యాగం చేసి, సంపాయించిన వారే పొందుతున్నారు, ఆనందమంతా. అంతకన్న, romantic artistic temperament వున్నవారు, ఒకరి నొకరు, వారినే ప్రత్యేకంగా ప్రేమించుకుంటున్న వాళ్లు, సెక్సు ఇంపల్సుని అతి జాగ్రత్తగా, విలువగా పూజించే వారు, వుత్త శరీర ఘర్షణనే గాక, తమ బుద్ధి కల్పించగల ఊహలతో, హృద [illegible]

[illegible] ష్యుల్ని దేవత్వాని కెత్తగల సాధనం అది వొకటేననీ, దానిని దుర్వియోగం, సాధారణం, నీచం, మామూలు ఆచారం, చేసుకోవొద్దని బోధించాలి, బిడ్డ పుట్టగానే స్నేహం మానమనడం కన్న, అమితమైన ప్రేమ, అసాధారణమైన ఆకర్షణ వున్నప్పుడు తప్ప, యితర స్థలాలలో, సమయాల్లో, అది మహా పాపమని చాటాలి ప్రజలకి.

పురాతనహిందూమతం ఆధ్యాత్మిక మార్గాల్లో, యీ సంయోగాన్ని ఒక మార్గంగా తీసుకుంది. తద్వారా spiritual heightsని సాధించడానికి ప్రయత్నించారు. ఆ కార్యాన్ని ఒక art, ఒక spiritual ritualగా చేసి లోకం లోకల్లా శరీరంతో సాధించ గలిగిన ఆనందాల్లోకి వున్నతమయింది యీ ఆనందమే, ఈశ్వరుడంటే అప్రమేయానందం, కనక యీశ్వరసాన్నిధ్యాన్ని చేరేందుకు యిది వొక సులభ మార్గం." అన్నారు.

దీనికి నాకు authorities వున్నాయి.

మనుషుడు మృగాలకన్న [illegible]

మనేది వుంటే, అది భౌతిక ప్రపంచానికి విరోధమైనది కాదు. అ ప్రపంచానికి అతీతమయింది. ఈ అనుభవాలకి High continuations ఆ అనుభవాలు. తన ఆత్మ విస్తీర్ణానికి, ప్రతి కోర్కెనీ వుపయోగపరుచుకోవాలి. ఈ సెక్సుకోర్కె కూడా అంతే.

ఈ కోర్కెలోని నీచత్వమంతా, దానిని అణుచుకోమని బోధించే వాళ్ళ మనసుల్లో వుంది. వారి జీవితాల్లో గాని, చాలా వికారకరమూ, అసహ్యకరమైన అనుభవాలను చూసి, వివాహసంబంధం బరువైనప్పుడు, సంకుచితమైనప్పుడు, అనారోగ్యకరమైనప్పుడు, పురాతన, పూర్వజన్మ వాసనలను, అతిక్రమించలేక బానిసలై "ఏమీ ఆనందంలేదు." అని బోధిస్తారు. Inpossible wife వుంది అనుకోండి ఎంత ప్రయత్నించీ ఆ విరిగిపోయిన వీణలోంచి ఏంగానం సృష్టించగలడు? ఇతరమైన మార్గాన అనుభవించేందుకు నైతిక అటంకాలున్నాయి. అనుభవం స్వల్పం, సంకుచితం. అందువల్ల అసలు సంభోగం త్యజించినప్పుడు ఆత్మ చాలా గొప్ప ఆత్మానుభవాల్ని పొంది, ఆ ఆనందం ముందు స్త్రీనించి వొచ్చే ఆనందం అల్పమనడం అర్థమవుతుంది. నాకు కాని అప్పుడు స్త్రీని త్యజించమని అననే అఖ్ఖర్లేదు. automatic గా drop అవుతుంది ఆ ప్రయత్నం. అప్పుడుకూడా తమ partner కోసం యీ function futfil చేస్తానే వుండవొచ్చు. చెయ్యమనే అంటోంది వేదాంతం. అట్లాPerfect అయినవారు సంసారులకి యీకార్యం అక్రమమని బోధించరు, బోధించలేదు, హిందూ శాస్త్రాలలో.

ఈ నీతిపరులు, ఏదో ఒక సమయంలో, పరకీయంగా ప్రవర్తించినా, యెంతసేపూ అంతరాత్మ బాధిస్తా వుండడంవల్ల, అక్కడా విచారంగానే తిట్టుకుంటో వర్తించి, అనుభవాన్ని విషమింప చేసుకుని, వొచ్చి ప్రజలకి విరక్తిగీతాల్ని పాడతారు.

మిత్రుడు డాక్టరు తారనాధ్ గారు, ఒకసారి ఏమన్నారంటే-

ఈ సంయోగం ఒక్క కామతృప్తికే కాదు, మనుషులు evolve అయిన కొద్దీ, nervous tension తీర్చేందుకు గా... గాక, ప్రేమ చిహ్నమని అంగీకరించరు. ఇది ప్రేమ అంటే యేమిటో స్వానుభవం వల్లగాని, యోచనవల్ల గాని తెలీక పోవడంవల్ల వొచ్చిన అనర్థం. సాధారణ ప్రజలు ప్రేమ అంటే యెరక్కుండానే, సంసారం సాగించగలరు, పిల్లల్ని కనగలరు. కాని కొంతమంది ప్రేమలేని సంబంధాన్ని భరించలేరు. అందువల్లనే వివాహం బంధాన్ని మీరారనే అపవాదు పడతారు. ప్రజలు భార్యలమీద కొంత కొత్తమోజు తగ్గగానే, కామకార్యం సాగిస్తో, దాన్ని గురించి అసహ్యం కూడా పడతారు. ఆ అసహ్యం, ప్రేమలేని తమ మనస్సులవల్ల కలిగిందని తెలీక, ఆ కార్యంలోనే వుందనుకుని, దాన్ని ఖండించి, త్వరలో విరాగులు కావడానికి, స్వాములవద్ద చేరతారుగాని, శరీరం మాత్రం, తన అలవాటుని సాగిస్తోనే వుంటుంది. అసహ్యించుకుంటో వేదాంతం బోధించుకుంటో, 'ఏం బతుకు' అనుకుంటో, యింకా జ్ఞానోదయం కాలేదు,' అని సమర్థించుకుంటో యీ మాయ జీవయాత్రని గడుపుతో వుంటారు

వుండవొచ్చు, ఒకరు కందిపచ్చడి తయారు చెయ్యడం, యింకోరు పెద్దగా లొట్టలేస్తో తినడం ఒకవిధమైన ప్రేమ; కోపమొచ్చి బాగా తన్ని, చీరె కొనిపెట్టడం యింకో రకం; చచ్చినప్పుడు పద్యాలు వ్రాయిడం యింకోరకం; ఇటు చూశావు,అటు చూశావని తగాదాలాడి, నీ ఆజ్ఞలు పెట్టడం యింకో రకం-ఇవన్ని ప్రేమకిందనే లెఖ్ఖ.

ఒకటే వుద్యమంలో పని చెయ్యటం, ఒకరి పలుకుల్నే యింకోరు చిలక పలుకులు పలకడం, వేరే వుద్దేశ్యాలు కలిగినప్పుడు, తీవ్రంగా బహిరంగంగా ఖండించుకోడం, అదోరకం వున్నతప్రేమ, ఇవన్నీ ప్రేమలోనే లెఖ.

మొగవాళ్ళు, స్నేహితులు, ప్రేమ చూపుకుంటారు. చేతులు కలుపుకుంటారు. హృదయంలోని ప్రేమ శరీరంలో వ్యక్తం కావడం న్యాయంగానే తోస్తుంది.

ఎవరూ ఖండించరు. స్త్రీ పురుషులు స్నేహితులై ఆ పనుల్నే చేస్తే సహించరు.ఏమని ప్రశ్నిస్తే "మీామనసులు నిర్మలములై, పవిత్ర-" అని లెక్చరు ప్రారంభిస్తారు. అవసరమా? రెండుజీవులు అంతకన్న దగ్గరిగా రావడానికి వీలులేదు. అట్లాంటి అనిర్వచనీయమైన సంబంధంలోంచి కొత్త ప్రాణాన్ని సృజిస్తోంది. కనక యీా సంబంధం ప్రేమనివ్యక్త పరుచుకునే ఒక చిహ్నం; దానికి నీచత్వాన్ని, అసహ్యాన్ని ఆరోపించడంకన్న దుష్టమైన ప్రచారంలేదు- అట్లా శాశించడం social autocracy.

రోజూ చూసుకునే మిత్రులు ప్రేమని బహిరంగ పరచరు. చాలా కాలమై చూసుకుంటే emotion భరించలేక కావిలించుకుంటారు. అట్లానే స్త్రీపుషులు (భార్యాభర్తలేకాక) ఒకరికి ఒకరమున్నామనే మహదానందాన్ని, ఒకరి హృదయ రంజకత్వానికి ఒకరు తోడ్పడుతున్నా మనే జ్ఞానంవల్ల, స్నేహాధిక్యతని వెలిపరిచేందుకు ఉన్నత్తులై ప్రేమని చూపులతో, చేతులతో, పెదవులతో, శరీరమంతటితో చూపడమే సంభోగం. ఆ పవిత్ర కార్యన్ని నిర్బంధించి, శాశించి, ఖండించడం అమానుషం. ఇంక పిల్లల్ని ముద్దాడడం లాలించడం తప్పు అవుతుంది గావును!

యే పదిమింది కోసమో దిగులు, అది గాక ఆచరించని వారిలో కూడా, యిట్లాంటి ప్రచారం, [illegible] కర పొంది మైమరిచి, ఐక్యమై చిన్మయానందను పొందవలసిన వయసులో, పిల్లలు పుడతారనే బెంగ పట్టుకుని, ఒకర్ని పలకరిస్తే యింకొకరికి యెక్కడ కోర్కె కలుగుతుందో అనే భయంతో; దూరంగా పారిపోతూ, ద్వేషించుకునే అధోగతికి యీా యువ్వనుల్ని తోలాలనా, ఆశయం. దైవ చింతచేస్తే, చన్నీళ్ల స్నానాలు చేస్తే, దేశ క్షేమమే మనసులో వుంచుకుంటే, నిగ్రహమే సాధిస్తే...రుషులైతే,...అని విన్నో హిరణ్యాక్షు వరాలు కలుపుతారు- అప్పుడు ఈ వాంఛ వుండదంటారు.

బిడ్డలు కనడానికి వీలులేక పోవడం అసహజం. ఈ బీదతనం, అనారోగ్యం- అసహజం. అది బాగుపడాలంటే, ప్రబల కందరికీ తిండి, స్త్రీలందరికీ ఆరోగ్యం వొచ్చేటప్పటికి యెన్ని వందల యేళ్ళో!—

వుపవాసం మంచిదే- అందుకని జన్మ అంతా వుపవాసం చెయ్యండి అంటే!

ప్రజలు మోహించకండా, కపకండా, ఎట్లానూ ఆపలేరు. ఆనగలింగిందంతా యీా నిరోధక సాధనాలను వుపయోగించి సుఖపడడాన్ని మాత్రమే ఆపగలరు! అదీ అపలేరు గాని- అవి అవలంబించేదుకు lagz గా, irresponsible గా వుండే మూారులకి, యీా 'ఫిలాసఫీ' ఒక [illegible]

వూరికే ఆకలి తీర్చుకోడానికి. మనుషుల్లో- రుచులకి, బంధుత్వానికి, మర్యాదకి, social bondsకి మిత్రత్వానికి, వెలికి, ఎంత అర్థాన్ని అవసరాన్ని పొందిందో! కంటి దృష్టి చెడిపోయింది. చెడిపోవడానికి అర్థం ఇంక కళ్లు వుపయోగించ కూడదని. అసహజమైన కంటి అద్దాలు వుపయోగించడం, నీ బాధ్యతల్ని గుర్తించక పోవడమని argue చేస్తారా?

సంయోగం వల్ల కలిగే ఆనందాన్ని తీసుకుని, బిడ్డల్ని నిరోధిస్తామనడం తప్పట. అంత బాధ్యతని తీసుకోవాలిట. ఎండవల్ల దోవ కనపడుతోంది. వేడికి తల మాడకండా గొడుగు వేసుకో కూడదు. ఎండవల్ల కలిగే సాధక బాధకాల్ని అన్నిటినీ గ్రహించాలి. లేకపోతే యెండనే వొదులుకోవాలి. నిప్పునీ అంతే. అట్లా వుంది యీ ఆర్గ్యుమెంటు.

తక్కిన సంబంధాలకీ దీనికీ భేదం సంతానం. దేశం బీదది కావడం, తల్లుల ఆరోగ్యం చెడడం అనే కారణాలే లేకపోతే, పిల్లల్ని అనేక మందికనడం నాకేమీ తప్పు కనపడదు.

ప్రస్తుత స్థితుల్లో పిల్లల్ని అనేక మంది కనడం అక్రమమని తెలిసింది; సంతాన నిరోధం సాధనాలు వొప్పుకునేందుకు అనేక కారణాలచాత వీలయింది కాదు; అందువల్ల అన్ని హక్కునిన్నీ, ప్రేమ అనేది దాంపత్యానికి ముఖ్య అవసరమనీ, అంగీకరిస్తే, logicalగా, విడాకులూ, విడివిడి వివాహాలూ వొప్పుకోవలసి వొస్తుందని, ఆ ధైర్యంలేక అసలు శరీర సంబంధానికే యెసరు పెట్టారు. కాని యీశ్వరుడు లోకాన్ని యీ నీతివేత్తల హస్తాలకి వప్పచెప్పాడుగా! కనక లోకం సాగేందుకు ఒక్క బిడ్డని sanction చేశారు. మనుష్యుకి ఒక పిల్ల, పిట్టకి ఒక గుడ్డు. పందికి?

ఇట్లాంటి నిర్బంధాలు తరతరాల నించి పెరుతోనే వున్నారు. మన భావాలూ, బోధనలూ, శాస్త్రాలూ, నీతులూ, ఆజ్ఞలూ, చట్టాలూ, వీటన్నిటినీ, గడ్డిపోచల్ని గోదావరి లాగ, యీడ్చి మింగేసి తన త్రోవన పెరుతో వుంటుంది, జీవన ప్రవాహం. కొండలంటి మతాలూ, సాంరాజ్యాలూ, నాగరికతలూ, కొట్టుకుని పోతున్నాయి. కాని యీలోపున యీ బోధకుల sincerity ని నమ్మి- అనుసరించ ప్రయత్నించేవారు చెడిపోతూ వుంటారు.

"నాకు తెలుసు, నామిత్రులు పదిమంది చెప్పారు. ఈ నిగ్రహం వల్ల చాలా అభివృద్ధిని పొందామని. కనక మేమది అందరికీ బోధిస్తున్నా" మనడం—

"నాకు తెలుసు. నా మి...



## అదెంత బలమో!

"నువ్వులు పిడికిటబట్టి నూనె పిండుకొని అన్నంలో వేసుకొనే వాడుట మా తాతగారు" అంటూ పాతకాలపువాళ్ళు చెపుతూవుండే వారు. అది సత్యమో అసత్యమో మనం చూడలేదుకాని కాయకష్టం చేసే పూర్వులు మాత్రం గట్టిగా వుండేవారన్నది మాత్రం ఒప్పుకుంటాము.

కాని మనలో చాలమందికి ఆ శక్తి, ఆ బలము, ఆ పటుత్వమూ లేదు. మనము కాయకష్టం చేయడానికి అవకాశం లేదని యీ నీరస జీవనము గడుపకూడదు. మనము మంచి ఆరోగ్యముతో, తేజస్సుతో, కళాకాంతులతో వుండాలి. అందుకు అమృత వాడడము అవసరం అమృత సేవిస్తే మీరు జీవిత సౌఖ్యములను అనుభవింపదగిన ఉష్ణరక్తము బలము చేకూరు